విలేఖర్లు కావలెను
జ్యోతి ప్రభంజనం దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో జిల్లాలకు
బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్ సి
ఇన్ఛార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను.
సంప్రదించ వలసిన నెంబర్:
7095999737,9908103501

PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:13    ఎడిటర్: రాపోలు లింగస్వామి    13-09 -2026 ఆదివారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam,    పేజీలు:4    వెల: 2-00

## వర్షం కురిసే..రైతన్న మురిసే..

కుభీర్:గత నెల రోజులుగా వర్షం కోసం ఎదురుచూస్తున్న కు



భీర్ మండల రైతన్నలకు శనివారం కురిసిన వర్షం ఎంతో ఊరటనిచ్చింది. శనివారం మధ్యాహ్నం నుంచి మండలంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుండడంతో రైతుల మోముల్లో ఆనందం వెల్లివిరిసింది. వరుణుడు కరుణించడంతో ఎండిపోతున్న పంటలకు ప్రాణం వచ్చినట్లైందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గత నెల రోజులుగా మండలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ముఖ్యంగా సోయాబీన్,పత్తి అందకపోతే దిగుబడులు తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా పత్తి పంటకు కూడా ప్రస్తుత వర్షం ఎంతో అవసరమని రైతులు చెబుతున్నారు.వర్షాలు లేక నేలలో తేమ తగ్గిపోవడంతో పంటలు వాడిపోతున్న పరిస్థితి నెలకొంది. కొందరు రైతులు బోరు బావుల ద్వారా పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నించినప్పటికీ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, నీటి కొరత వంటి సమస్యలు ఎదుర్కొన్నారు. ఈ తరుణంలో శనివారం మధ్యాహ్నం నుంచి వర్షం ప్రారంభం కావడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి.వర్షపు నీటితో పొలాల్లో తేమ పెరిగి పంటలకు ప్రయోజనం చేకూరుతుందని రైతులు భావిస్తున్నారు. మరికొన్ని రోజులు ఇదే విధంగా వర్షాలు కొనసాగితే సోయాబీన్, పత్తి పంటలకు మరింత మేలు జరుగుతుందని అన్నారు. వర్షం కోసం ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్న రైతన్నలకు శనివారం కురిసిన వాన కాస్త ఉపశమనం కలిగించింది.

## ఎనిమిది వందల ఏళ్లనాటి బాలగణేష్ విగ్రహం లభ్యం

ఆదిలాబాద్ జిల్లాలో 800 ఏళ్ల



నాటి పురాతనమైన బాల గణేషు ని విగ్రహం లభ్యమైంది. జిల్లా కేంద్రానికిసమీపంలోని చందా, శివారం గ్రామాల మధ్య సా.శ. 12 వ శతాబ్దికి చెందిన బాల గణేశ్ విగ్రహాన్ని, స్థానిక చరిత్ర ఉపాధ్యాయులు వృథ్వీరాజ్ రొడ్డావార్ గుర్తించినట్లు కొత్త తెలంగాణ చరిత్ర బృందం, అధ్యక్షులు,శ్రీరామోజుహరగోపాల్, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సీఈవో, ఈమని శివనాగి రెడ్డి తెలిపారు. చందా గ్రామ శివారు రైలు కట్ట సమీపం లోని ఒక చెట్టు కింద గల ఒక శిల్పంలో ఒక పీఠంపై సుఖా సనంలో కూర్చున్న పార్వతి, కుడి చేతిలో ఒక ఫలాన్ని, ఎడమ చేతితో తన ఎడమ తొడపై, కూర్చొని చనుబాలు తాగుతున్న బాల గణేశుని పట్టుకొని ఉందని,ఈ శిల్పం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంతవరకు వెలుగు చూసిన తొలి,అరుదైన చారిత్రక ప్రాధాన్యత గల శిల్పమని వారన్నారు.

## నాగ్‌పూర్-వరంగల్ గ్రీన్ ఫీల్ హైవే 2027 డిసెంబర్ నాటికి పూర్తి

నాగ్‌పూర్‌వరంగల్ గ్రీన్ ఫీల్డ్ హైవే డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం శాసనమండలిలో సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రొ. కోదండరామ్‌లు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ పర్కాల్ ప్రాంతానికి దగ్గరగా ఎగ్జిట్ ఉండేలా చర్యలు తీసుకుంటామని, ఈ విషయంపై ఎన్‌హెచ్‌ఎఐ అధికారులకు ఆదేశాలు ఇచ్చి ప్రజలకు సౌకర్యంగా ఉండేలా చేస్తామని హామీ ఇచ్చారు. నాగ్‌పూర్ -మంచిర్యాల- వరంగల్- ఖమ్మం -విజయవాడ హైవే చాలా ముఖ్యమైందని, మొత్తం 310 కి.మీ. పొడవులో 280 కి.మీ. తెలంగాణలోనే ఉందని తెలిపారు. ఈ రహదారి నాలుగైదు జిల్లాలను కలుపుతూ తెలంగాణ నుంచి నాగ్‌పూర్, విజయవాడ వెళ్లే ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.మంచిర్యాల -వరంగల్ రహదారిని ప్యాకేజీలుగా విభజించి టెండర్లు పిలిచారని, 2023 మార్చి 31న ఎల్‌ఓఎ ఇచ్చి మే 23న అగ్రిమెంట్ జరిగిందని, మొదట 730 రోజుల్లో అంటే రెండేళ్లలో



పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా భూసేకరణ, కోర్టు కేసుల వల్లఆలస్యమైందని మంత్రి తెలిపారు.భూసేకరణలో దాదాపు అన్ని సమస్యలు పరిష్కరించామని,చిన్న చిన్న సమస్యలతో కొంత భూమి మాత్రమే పెండింగ్ లో ఉందని, దాన్ని త్వరలో పరిష్కరిస్తామని అన్నారు.

## మాజీ మంత్రి కొండా సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్ కాల్

పార్టీ కార్యకలాపాల్లో యాక్టివ్‌గా ఉండాలని సూచనఇటీవల జరిగిన పరిణామాలు, అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోవడం వంటి



అంశాలపై కొండా సురేఖతో ఫోన్‌లో చర్చించిన మీనాక్షి నటరాజన్గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధం కావాలని, పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా ఉండాలని సూచనమీనాక్షి నటరాజన్ సూచన మేరకు కొండా సురేఖ నేడు అసెంబ్లీకి వస్తుందా లేదా అనే అంశంపై చర్చలు..

## రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు వర్షాలు..

రాష్ట్రంలో వర్షాలు కొనసాగుతున్నాయని, ఇప్పట్లో ఈ వర్షాలు తగ్గే



సూచనలు కనిపించడం లేదని, రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ హెచ్చరికలు జారీచేసింది. ముఖ్యంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

## భాగ్యనగరవాసులకు అలర్ట్.. ఈ రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలివే..

హైదరాబాద్, సెప్టెంబర్ 12: వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో భాగ్యనగరంలో పలు ప్రాంతాల్లో ఆంక్షలు విధించినట్లు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ ప్రకటించారు. ఖైరతాబాద్




బడా గణేశ్ చుట్టూ పక్కల పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని. భక్తులుపోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించా లని సూచించారు. బడా గణేశ్‌ను దర్శించుకోవడానికి సుమారు ముప్పై లక్షల మంది భక్తులు వస్తారని తెలిపారు. లక్షలాది మంది భక్తులు వస్తారు కాబట్టి ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని చెప్పుకొచ్చారు. స్థానికంగా ఇక్కడ నివసించేవారికి కూడా కొన్ని ఇబ్బందులు ఉంటాయని వెల్లడించారు.ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పోలీసుల సూచనలను తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

## రామేశ్వర ఆలయం బ్రాక్‌డ్రాప్‌గా బ్రిక్స్ నేతలకు మోడీ ఆహ్వానం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని



భారత్ మండపంలో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు శనివారం ఎంతో ఘనంగా ప్రారంభమైంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సహా బ్రిక్స్ దేశాలు, ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన ప్రముఖ అధినేతలకు ప్రధాని నరేంద్ర మోడీ సాదరంగా స్వాగతం పలికారు. ఈ వేదికపై తమిళనాడులోని చారిత్రక రామేశ్వరం రామనాథ స్వామి ఆలయ చిత్రాన్ని బ్రాక్‌డ్రాప్‌గా ఉంచడం అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది. నేతలు పరస్పరం కరచాలనం చేసుకుని రామనాథ స్వామి ఆలయాన్ని చూపించే నేపథ్య చిత్రం ముందు ఫోటోలు దిగారు. జిన్‌పింగ్‌కు స్వాగతం పలుకుతూ ప్రధాని మోడీ ఆ ఆలయ ప్రాముఖ్యతను కూడా వివరించారు.ఆలయం ప్రత్యేకత రామనాథ స్వామి ఆలయం చార్‌ధామ్ పుణ్యక్షేత్రాల్లో ఏకైక శివాలయం. మిగిలిన మూడు క్షేత్రాలు ఉత్తర భారతదేశంలో ఉన్నాయి. అవి ద్వారక, పూరి, బద్రీనాథ్. భారత్‌లోని 12 జ్యోతిర్లింగ క్షేత్రాల్లో 11 ఉత్తర భారతదేశంలో ఉండగా, దక్షిణ భారతదేశంలోని ఏకైక జ్యోతిర్లింగ క్షేత్రం రామనాథ స్వామి ఆలయం. శైవులతో పాటు వైష్ణవులు కూడా అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రంగా భావిస్తుంటారు. అద్భుతమైన వాస్తుశిల్పం, సువిశాల కారిడార్లకు ప్రసిద్ధి చెందింది. రామాయణ ఇతిహాసంతో ముడిపడి ఉన్న ఈ దివ్యక్షేత్రం భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక వైభవానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది.

## జీహెచ్‌ఎంసీ విభజనకు అసలు కారణమేంటో చెప్పలేదు

జీహెచ్‌ఎంసీ విభజన బిల్లును ప్ర



వేశపెట్టినప్పుడు ఆయన తోపాటు అందరూ సభ్యులు జనాభా పెరుగుతోంది.. ప్రతీది పెరుగుతున్నాయి.. జీహెచ్‌ఎం సీని మూడు కార్పొరేషన్లుగా చేయాల్సిన అవసరముందని చెప్పిన మాటలతో నేను ఏకభవించా. అలానే చేశారు బాగుంది.అయితే మంత్రి కానీ, ప్రభుత్వం కానీ జీహెచ్ ఎంసీని మూడు కార్పొ రేషన్లుగా విభజించేందుకు అసలు కారణం ఏంటో ఈ బిల్లులో మాత్రం ఎక్కడా చెప్పలేదన్నారు ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ.అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. సివిల్ డిపార్ట్‌మెంట్, శానిటేషన్ డిపార్ట్‌మెంట్‌తోపాటు చాలా విభాగాలున్నాయి. ఇప్పుడు జీహెచ్‌ఎంసీలో ఏం జరుగుతుంది సార్.. ఒక డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే ఉద్యోగి ఇంకో డిపార్ట్‌మెంట్‌కు వెళ్లి పనిచేస్తున్నారు. ఉన్న జీహెచ్‌ఎంసీలోనే ఉద్యోగుల కొరత ఉంది, వేతనాలు సరిపోవట్లేదు . మరి కొత్తగా ఏర్పాటు చేసిన కార్పోరేషన్లు ఎలా నడుస్తాయి.. ఎవరైనా ఈ ప్రశ్నకు సమాధానమివ్వగలరా..? అని అక్బరుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు.

## 1980ల రెట్రో ఫొటో ఎడిటింగ్ ట్రెండ్ ఫాలో అవుతున్నారా..

హైదరాబాద్: సోషల్ మీడియాలో ప్రస్తుతం 1980ల రెట్రో ఫొ




టో ఎడిటింగ్ ట్రెండ్ వైరల్‌గా మారింది.చాలా మంది తమ ఫొటోలను 1980దశకం నాటి ఫొటోలుగా మార్చుకుని సంబరపడిపోతున్నారు.అయితే, ఈ ట్రెండ్‌ను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ తెలిపారు.ఈ మేరకు సోషల్ మీడియా వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సాధారణ ఫొటోలను 19 80ల నాటి రెట్రో ఫొటోలుగా మార్చుతామంటూ సోషల్ మీడియా ప్రకటనలు, సందేశాల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలను ఆకర్షిస్తున్నారని శిఖా గోయల్తెలిపారు.ఉచితంగా లేదా అపరిమితంగా ఎడిటింగ్ సదుపాయం కల్పిస్తామంటూ నమ్మబలుకుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో సైబర్ కేటుగాళ్ల పంపే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేస్తే ప్రమాదం తప్పదని ఆమె హెచ్చరించారు. అలాంటి లింకులను ఓపెన్ చేస్తే ఏపీకే ఫైళ్ల ద్వారా నిందితులు మోసాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఎస్ఎంఎస్, ఓటీపీ, కాంటాక్టులు, బ్యాంకింగ్, ఆర్థిక, వ్యక్తిగత సమాచారం సహా మొబైల్‌లో భద్రపరిచిన ఇతర సున్నితమైన సమాచారాన్ని నిందితులు దొంగిలించే అవకాశం ఉందన్నారు.

# సంపాదకీయం

## ఫ్యూడల్ పాలన

'మాది ఫ్యూడల్ కుటుంబం.మా పూర్వీకుల కాలంలో మా ముందు నుండి ఎవ్వరూచెప్పులు వేసుకొని నడిచేవారు కాదు'ఇవి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొన్న మాటలు. ఇంకా తన కుటుంబ నేపథ్యం, తదితర వివరాలు పంచుకొన్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో మరోసారి వైరల్‌గా మారింది. ఎవరైనా పుట్టి పెరిగిన వాతావరణం పెరిగి పెద్దయిన తర్వాత ప్రతి చర్యలోనూ ప్రతిబింబిస్తూ ఉంటుంది.గడిచిన మూడేండ్లుగా రేవంత్‌రెడ్డి పాలనాతీరుతెన్నుల్లో ఫ్యూడల్ భావజాలం చాలా స్పష్టంగా కన్పిస్తూ ఉన్నది. ఫ్యూడలిజంతో పెనవేసుకున్న ఫ్యాక్షన్ సినిమాను మించిన విధంగాతన నేపథ్యం ఉన్నదని ఆయనే చెప్పుకొన్న వీడియోతన స్వభావంఎట్లాంటిదో తనకు తానే ఇచ్చుకున్న సాక్ష్యం కూడా.తెలుగు చలనచిత్ర రంగంలో ఈ మధ్య ఫ్యాక్షన్ సినిమాలు రావడం లేదు. ఒకప్పుడు సినిమాటాకీసుల వద్ద హీరో పోస్టర్లకు మూగజీవాలను బలిచ్చే వారు.రక్తపుటేరులు పారిస్తూ తమ అభిమానాన్ని చాటుకొనే వారు.ఇప్పుడు ఆ ఫ్యాక్షన్ సంస్కృతిని కాంగ్రెస్ నాయకులు నిజ జీవితంలో చూపిస్తున్నారు. ప్రతి సందర్భంలోనూ ప్రతీకారేచ్ఛతో రగులుతున్నారు. ఇది విమర్శ కాదు. వారి మాటలు, చర్యల ద్వారా వాళ్లే చెప్పుకొంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చావును కోరడం కాంగ్రెస్ వాళ్ల అవాంఛనీయ ఆలోచనా ధోరణికి పరాకష్ట. ఎవరెన్ని చెప్పినా, ఎన్ని విధాలుగా మాట్లాడినా తమ ధోరణి మారదని పదే పదే రుజువు చేసుంటున్నారు. చర్చ జరగాల్సింది అసెంబ్లీలో, లేదంటే చట్టసభల బయట ఏదైనా వేదిక మీద.అంతేకానీ విపక్ష నాయకుడి ఇంటి వద్ద కాదు కదా. మాజీ ముఖ్యమంత్రి వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లి తీవ్ర భయాందోళనలు సృష్టించాలనికాంగ్రెస్ నాయకులకు ఎవరు చెప్పారు.? ఏ ప్రజాస్వామ్య నైతిక సూత్రాల ఆధారంగా ఆ విధమైన నిరసన తెలుపాలని అనుకొన్నారు? వాస్తవానికి అది నిరసన కాదు. దాడికి వెళ్లడం వంటిదే. ఇంకా చెప్పాలంటే దండయాత్ర చేయడంఅనొచ్చు. మరింత నిర్దిష్టంగా చెప్పాలంటే మాజీ సీఎంప్రాణాలకు ముప్పు తెచ్చేకుట్రపూరిత ఆలోచనా అంతర్గతంగా ఉన్నదని చెప్పొచ్చు.గడిచిన మూడేండ్లుగా తెలంగాణ ప్రజలు కొన్ని విషయాలను గమనిస్తున్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ప్రగతి భవన్ రక్షణ కంచెను తొలగించారు. దాన్ని తన విజయంగా చెప్పుకొన్నారు. ఇప్పుడుఆయన ఇంటి చుట్టూ ఇనుపకంచెలు ఏర్పాటు చేసుకున్నారు. ఆ తర్వాత హైడ్రా పేరుతో పేదల ఇండ్లపైకి బుల్డోజర్లను పంపాడు. వెలుగుమట్లలో పేద ఊరినే నేలమట్టం చేశారు. అక్కడ ప్రజాధనంతో ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని బొంకారు. పేదల ఇండ్లు కూల్చే మనస్తత్వాన్ని ఏమని నిర్వచించాలి?ఆలాంటి ఆలోచన కలిగిన వారి గురించి ఏమని చెప్పాలి?ఎట్లా చెప్పాలి? ఇలాంటి విషయాలగురించి ప్రశ్నిస్తే వారిపైకక్షపూరిత చర్యలకు పూనుకొంటున్నారు.వెయ్యి రోజుల పాలనలో ఏం సాధించారని ప్రధాన విపక్షం ప్రశ్నిస్తున్నది.చట్టసభ కేంద్రంగా తమ నిరసన వ్యక్తం చేయాలని అనుకొన్నది.అంతకు తగిన విధంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిరసన తెలిపింది. దీనికి ప్రతి ప్రభుత్వమూ తమనే ప్రశ్నిస్తారా అనే ధోరణిని ప్రదర్శించింది. బీఆర్ఎస్ నాయకులపై దాడికి పూనుకొన్నది. మహిళా ప్రతినిధులకు చట్ట సభ సాక్షిగా ఘోరఅవమానం జరిగింది. ప్రజాస్వామ్యానికి నిలువెత్తుప్రతీక అయిన అసెంబ్లీ వద్ద జరిగిన ఆ ఘటన సమాజాన్ని తలదించుకునేలా చేసింది. ఆ తరహా చర్య పాలకుల ఆలోచనల కు ప్రతీకగా నిలిచింది.మూడేండ్లుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినియోగిస్తున్న భాష విషయంలోకూడా తీవ్ర అభ్యంతరాలొస్తున్నాయి. తన మాటల ద్వారా తన స్వభావం ఏమిటో చెప్పుకొంటున్నారు. 'కనుగుడ్లు పీకేస్తా?. కడుపులో పేగులు తీసి మెడలో వేసుకుంటా.. బీఆర్ఎస్ నాయకులను బొంద పెడ్తా..'అనే మాటలను ప్రజలు ఇంకా మర్చిపోలేదు. ఇట్లా చాలా చాలా మాటలు ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి దుర్భాషా ప్రావీణ్యాన్ని తట్టుకోలేక సొంత పార్టీ వాళ్లే చెవులు, కండ్లు మూసుకొన్నారు. ఆయన ఫ్యూడలిజపు ఆలోచన, ఆచరణ ప్రతి సందర్భంలోనూ ప్రదర్శితం అవుతూనే ఉన్నది.కోమటిరెడ్డిరాజగోపాల్‌రెడ్డి ఏం మాట్లాడినా,ఎన్ని మాట్లాడినా'డోంట్ కేర్, బారాకూన్ మాఫ్'అన్నట్టు ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు. కానీ బీసీ నాయకురాలు కొండా సురేఖ విషయంలో ఆయన పార్టీ నియమావళి గుర్తుకొచ్చింది. నైతిక సూత్రాలు వల్లె వేశారు. క్రమణ శిక్షణ పేరుతో బీసీ మహిళను మంత్రి వర్గం నుంచి తప్పించారు. ఈ చర్య ముమ్మాటికీ ఫ్యూడలిజానికి ప్రతీక కాక మరేంది? ఇది ముమ్మాటికీ ఫ్యాక్షనిస్ట్ మార్క్ కాక మరేమిటి? కొండా సురేఖ కుమార్తె ఏదో మాటలు అన్నది. కోమటిరెడ్డి బ్రదర్స్ మాటలు ఆయనకు అమృతప్రాయంగా తోచాయి. ఎందుకంటే తమ సొంత సామాజిక వర్గానికి చెందిన వారు ఏమి మాట్లాడినా చెల్లుతుందనే విషయాన్ని ప్రజలకు మరోమారు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడేండ్లుగా తాము చేసిన, చేస్తున్న పనుల గురించి చెప్పుకొనేందుకు సిద్ధం అని చెప్పుకొచ్చారు. వెయ్యిరోజుల ప్రజా పాలన అంటూ భారీ ఎత్తున ఫ్లెక్సీలతో ప్రచారం చేసుకుంటున్నారు. వెయ్యి రోజుల్లో ఏం సాధించారని ఎవరైనా ప్రశ్నిస్తే మాత్రం దారుణ చర్యలకు పాల్పడుతున్నారు. తమది ఇందిరమ్మ రాజ్యమని చెప్పుకొంటారు. కానీ హిట్లర్ బూట్లల్లో కాళ్లు పెట్టామని తమ చర్యల ద్వారా చాటుకొంటున్నారు. మరోవైపు ఎల్ నినో కరువు పరిస్థితుల్లో నీళ్లు, కరెంటు ఇవ్వలేక పోతున్నారు. తమ చేతగానితనం బయట పడుతుందనే అక్కసుతో ఫ్యూడలిస్టిక్ ఆలోచనకు మరింత పదును పెట్టారు.

# సీనియర్ సిటిజన్ల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం..!



ఎల్ బీ నగర్, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, సెప్టెంబర్ 12:భూలక్ష్మీనగర్ కాలనీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరంలో తెలంగాణ రోడ్స్,బిల్డింగ్స్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శిబిరంలో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించి, నిర్వాహకులను అభినందించారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా మెరుగైన చికిత్స పొందే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూసీనియర్ సిటిజన్ల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో మంచి కార్యక్రమమని అన్నారు. ప్రస్తుత కాలంలో క్యాన్సర్ వంటి వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్యం అందించుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు.సీనియర్ సిటిజన్లు కుటుంబానికి, సమాజానికి ఎంతో విలువైన వారని, వారి ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స తీసుకోవడం కాకుండా, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే గుర్తించవచ్చని పేర్కొన్నారు.భూలక్ష్మీనగర్ కాలనీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చేస్తున్న ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, బీజేపీ జిల్లా కార్యదర్శి సురేష్, స్పోక్ పర్సన్ హరికిషన్, కమలానగర్, ద్వారకమైనగర్ , శారదానగర్,సుభద్ర నగర్ , హైకోర్టు కాలనీ, రాజప్ప నాగ తదితర ప్రాంతాల ప్రజలు, సీనియర్ సిటిజన్ సభ్యులు మరియు నిర్వాహకులు పాల్గొన్నారు.

# మన ఊరి న్యూస్ మొబైల్ యాప్‌ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



మహేశ్వరం, జ్యోతి ప్రభంజనం,ప్రతినిధి, సెప్టెంబర్ 12: మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మారెడ్డి చేతులు మీదగా మన ఊరి న్యూస్ మొబైల్ యాప్ ఘనంగా ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ మీడియా అనేది ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాగా పని చేస్తారని, ప్రజల సమస్యలు ప్రభుత్వానికి నిరంతరం తెలియజేస్తూ ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగిన మేధావి సీతారాం ఏచూరి

**- పార్లమెంటులోనూ ప్రజా పోరాటాల్లోనూ ఏచూరి పాత్ర మరువలేనిది**

**- సీతారాం ఏచూరి వర్ధంతి సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**



భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):ప్రపంచం గర్వించదగిన మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి అని సిపిఎం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో శనివారం సిపిఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సభ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి తమ్మినేని వీరభద్రం బండారు రవికుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం తమ్మినేని మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిన ప్రతిసారీప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించిన వ్యక్తి ఏచూరి అన్నారు. కార్మికులు రైతులు పేదలు అణగారిన వర్గాల హక్కుల కోసంనిరంతరం పోరాడిన ఎర్రజెండా నాయకుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు. మార్క్సిజాన్ని కేవలం అధ్యయనం చేయకుండా ఆ సిద్ధాంతాన్ని ప్రజాజీవితంలో ఆచరణకు తీసుకువచ్చిన దార్శనికుడు సీతారాం ఏచూరి అన్నారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడిగా మార్క్సిస్టు సిద్ధాంతవేత్తగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన ఏచూరి గురించి తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదనీ తెలిపారు. ప్రజా సమస్యలపై పదునైన వాదన మార్క్సిజంపై లోతైన అధ్యయనం ప్రజా ఉద్యమాల పట్ల అచంచలమైన నిబద్ధత ఆయన రాజకీయ జీవితానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చాయనీ అన్నారు. లౌకిక విలువల రక్షణకై పోరాడిన నేత సీతారాం ఏచూరిప్రజాస్వామ్య భారత దేశాన్ని లౌకిక విలువలు కాపాడటంలో ఏచూరి కీలక పాత్ర పోషించారని తెలిపారు. సిపిఎం నేత బండారు రవికుమార్ అన్నారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ప్రతి సందర్భంలో ఏచూరి దిక్సూచిగా వ్యవహరించాడని తెలిపారు. పార్లమెంటు లోపల పార్లమెంటు వెలుపల ప్రజా సమస్యలను జోడించి పోరాడిన యోధుడు ఏచూరి అని అన్నారు. విద్యార్థి దశలోనే ప్రధాన మంత్రిని ప్రశ్నించిన గొప్ప పోరాట యోధుడని అన్నారు. ప్రస్తుత భారత దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగానికి రాజ్యాంగ విలువలకు ప్రమాదం పొంచి ఉందని ఏచూరి తన తుది శ్వాస వరకు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడారని లౌకిక శక్తులను ఏకం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా లౌకిక విలువల రక్షణకై ఏచూరి స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అన్నవరపు సత్యనారాయణ ఏం జ్యోతి ఎంబి నర్సారెడ్డి కారం పుల్లయ్య బ్రహ్మచారి లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ ఎస్ఏ నబి దొడ్డ రవికుమార్ గడ్డం స్వామి నిమ్మల వెంకన్న వీర్ల రమేష్ పద్మ చిలకమ్మ కొండబోయిన వెంకటేశ్వర్లు భూక్య రమేష్ కోబల్ సాంబశివ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర ప్రయత్నం

రాయి చివరి దెబ్బకే పగిలిందని
ముందు పడిన దెబ్బలన్నీ వృథా కావు
ప్రతి దెబ్బలోనూ ఓ మార్పు దాగుంటుంది



ప్రతి ప్రయత్నంలోనూ ఓ పాఠం పుడుతుంది
కంటికి కనిపించని పగులు ముందే మొదలవుతాయి
చివరి దెబ్బ వాటికి కేవలం ముగింపు పెడుతుంది
విజయం ఒక్క క్షణంలో పుట్టిన అద్భుతం కాదు
ఎన్నో ఓటముల గర్భంలో పెరిగిన శిశువు
పడిపోవడం ప్రయాణానికి ముగింపు కాదు
మళ్లీ లేవడమే గమ్యానికి మొదటి అడుగు
కాలం తలుపు తట్టిన చేతిని వెంటనే తెరవదు
కానీ తట్టే చేతిని ఎప్పటికీ మరచిపోదు
చీకటి వెంటనే వెలుగుకు దారి ఇవ్వదు
కానీ వెలుగు కోసం అడుగులు ఆగకూడదు
విత్తనం నేలను చీల్చి బయటకు రావడానికి
ఎన్నో రోజుల నిశ్శబ్ద పోరాటం చేస్తుంది
నది ఒక్క అలతో సముద్రాన్ని చేరదు
వేల మలుపులు దాటి తన దారిని నిర్మిస్తుంది
అలాగే మనిషి ఒక్క ప్రయత్నంతో గెలవడు
ప్రయత్నాల పరంపరే విజయానికి వంతెన
నిన్నటి ఓటమి రేపటి విజయానికి ఇటుక
నేటి శ్రమ భవిష్యత్తు భవనానికి పునాది
ఆగిపోయిన అడుగులకు గమ్యం దొరకదు
నడుస్తూనే ఉన్న పాదాలకు దారి దొరుకుతుంది
గెలుపు ఆలస్యమైతే ఆశను చంపకు
ఫలితం కనిపించకపోతే శ్రమను ఆపకుచివరి ప్రయత్నం ఎప్పుడు
వస్తుందో ఎవరికీ తెలియదు
కానీ ప్రయత్నం ఆగిన క్షణమే ఓటమి మొదలవుతుంది
రాయి పగిలే దెబ్బ కోసం ఎదురు చూడకు
ప్రతి దెబ్బనూ విజయానికి దగ్గర చేసే మెట్టుగా మార్చు
కోనిరంతర ప్రయత్నమే చివరికి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తుంది.

రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.చరవాణి : 9866179385

# మధు యాష్కీ గౌడ్‌కు ఘన సన్మానం

హైదరాబాద్,, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 12:టీపీసీసీ అధికార ప్రతినిధి దరిపల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలోఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్‌పర్సన్‌గా నియమితులైన మధు యాష్కీ గౌడ్ ని ఘనంగా సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి పాల్గొని మధు యాష్కీ గౌడ్ ని అభినందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,మధు యాష్కీ గౌడ్ నాయకత్వంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ మరింత బలోపేతమై, దేశవ్యాప్తంగా ప్రొఫెషనల్స్‌కు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్, ప్రవీణ్ రెడ్డి,



రోహిత్, శివ, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం!

## పర్యావరణాన్ని కాపాడుకుందాం!!

**– పి.శశికళ హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యాన**

**– జియగూడ లో మట్టి విగ్రహాలు పంపిణీ**



జియగూడ జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 12:వినాయక చవితి పండుగ వేళ మట్టి గణపతులను ప్రతిష్ఠించి హైదరాబాద్ పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యతని హైదరాబాద్ జిందాబాద్ సంస్థ జియాగూడా ప్రతినిధి పి.శశికళ అన్నారు. శనివారం జియగూడ దుర్గానగర్ బస్తీలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ చేసి, మాట్లాడారు. రంగు,రంగుల వినాయక విగ్రహాలను ఆర్భాటంగా,వేలాది రూపాయలు వెచ్చించి ప్రతిష్ఠించి ,నిమజ్జనం చేయడం వల్ల రసాయనాలు మట్టిలో నీటిలో ఇంకిపోవని ఫలితంగా నీటి,వాయు కాలుష్యం తో హైదరాబాద్ వేడెక్కుతున్నదని,ఇకనైనా ప్రజలు ముఖ్యంగా యువత మట్టివిగ్రహాల ప్రతిష్టాపనకు ముందుకురావాలని ఆమె ఆశించారు.గత 10 సంవత్సరాలుగా హైదరాబాద్ వర్ధిల్లాలి పర్యావరణం కాపాడుదాం అంటూ శక్తి మేరకు ప్రచారం చేస్తున్నామని మీడియా సంస్థలు, హైదరాబాద్ ప్రేమికులు ఈ దిశగా ఆచరణకు నడుం కట్టాలని, ఈ దృక్పథం విస్తరించేందుకు,కనీసం మేనియా ఇంట్లో పూజించే చిన్న,చిన్న గణపతులైనా మట్టి వినాయకులను పూజించాలని మహిళల్లో అవగాహన చేస్తూ హైదరాబాద్ సిటిజన్ ఫోరం సహకారంతో హైదరాబాద్ పాత బస్తీ లోని పలు బస్తీల్లో ఈ మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ చేపట్టామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లో పల్లవి,మమత,అర్చన, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఆకలితో ఉన్న వారికి ఆహార దానం

## ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వద్ద సుమారు 200 మందికి మధ్యాహ్న భోజనం పంపిణీ

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 12:ఆకలితో ఉన్న వారికి అండగా నిలవడం, ఆపదలో ఉన్నవారికి మానవతా దృక్పథంతో సహాయం అందించడమే లక్ష్యంగా యూనివర్సల్ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. దీమ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో హైదరాబాద్‌లోని ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వద్ద సుమారు 200 మందికి స్వచ్ఛందంగా మధ్యాహ్న భోజనాన్ని పంపిణీ చేశారు.క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్యంతో ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారి కుటుంబ సభ్యులు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటుంటారని, ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులతో పాటు రోజువారీ భోజనం కూడా భారంగా మారుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం ఒక పూట భోజనాన్ని అందించడం ద్వారా వారికి కొంత ఊరట కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాల్లో ఆకలితో ఉన్న వారిని గుర్తించి, వారికి ఆప్యాయతతో భోజనం అందించారు. ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా సమాజంలోని అవసరమైన వారికి సహాయం చేయడమే నిజమైన మానవత్వానికి నిదర్శనమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో యూనివర్సల్ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ కింతల విజయరాణి, వైస్ ప్రెసిడెంట్ శ్రావ్య అర్చన, కొలిపాక సాయికిరణ్, మొహమ్మద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ అవసరమైన వారికి భోజనం అందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, "ఆకలితో ఉన్న వ్యక్తికి ఒక పూట భోజనం అందించడం కేవలం ఆహారం ఇవ్వడం కాదు.. ఆ సమయంలో అతనికి అండగా నిలవడం. మానవత్వం, సేవాభావం ప్రతి ఒక్కరిలో పెంపొందాలి. సమాజంలో అవసరమైన వారిని గుర్తించి వారికి చేతనైన సహాయం అందించాలనే లక్ష్యంతో యూనివర్సల్ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు సాగుతుంది" అని తెలిపారు.ఈ సేవా కార్యక్రమానికి సహకారం అందించిన దీమ గ్రూప్ ఆఫ్ కంపెనీస్



ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యానికి, నిర్వాహకులకు ట్రస్ట్ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాలకు సంస్థ అందిస్తున్న సహకారం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా మరిన్ని మానవతా కార్యక్రమాలను కలిసి నిర్వహించేందుకు సహకారం కొనసాగించాలని ఆకాంక్షించారు.సమాజంలో ఆర్థికంగా వెనుకబడినవారు, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలు, ఆకలితో ఉన్న నిరుపేదలను గుర్తించి వారికి అవసరమైన సమయంలో సహాయం అందించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆహార పంపిణీతో పాటు విద్య, వైద్యం, పేద కుటుంబాలకు సహాయం, అత్యవసర పరిస్థితుల్లో మానవతా సేవలు వంటి పలు కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఒక్కరి ఆకలి తీర్చడం చిన్న సహాయం కావచ్చు.. కానీ ఆ వ్యక్తికి అది ఆ రోజు అందిన గొప్ప మానవత్వం కావచ్చు" అనే సందేశంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలతో పాటుగా ఓబీని తొలగించాలి

**– రోజుకి ఆఫ్ లోడింగ్ ద్వారా 12.1 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగింపే లక్ష్యం**

**– అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి దిశానిర్దేశం**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తగినంత బొగ్గును అందించాల్సి ఉన్నందున దీని కోసం సవరించిన



ఓవర్ బర్డెన్ లక్ష్యాలను రోజువారీగా సాధించాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు దిశానిర్దేశం చేశారు. శనివారం ఆయన సింగరేణి వ్యాప్తంగా 15 ఓపెన్ కాస్ట్ గనుల్లో ఓవర్ బర్డెన్ తవ్వి తీసే పనులు నిర్వహిస్తున్న 19 ఆఫ్ లోడింగ్ సంస్థల పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని దీనికి అనుగుణంగా సింగరేణి సంస్థ తన వంతుగా తగినంత బొగ్గును థర్మల్ విద్యుత్తు కేంద్రాలకు సరఫరా చేసేందుకు ప్రణాళికలు అమలు జరుపుతోందని దీనికి అనుగుణంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో సవరించిన ఓబీ తొలగింపు లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి ఆగస్టు నెల వరకు 1,205 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించే లక్ష్యాన్ని నిర్దేశించగా 101 శాతంతో 1,221 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించడం జరిగిందన్నారు. అయితే మొత్తం 19 ఆఫ్ లోడింగ్ సంస్థలలో ఆగస్టు నెలాఖరు వరకు 8 ఆఫ్ లోడింగ్ సంస్థల వారు మాత్రమే 100 శాతం ఓవర్ బర్డెన్ లక్ష్యాలు సాధించారని మిగిలిన వారు లక్ష్యాలు సాధిస్తూ సహకరించాలన్నారు. కాగా సెప్టెంబర్ నెలలో నిర్దేశిత రోజువారీ ఓబీ తొలగింపు లక్ష్యం 7.28 లక్షల క్యూబిక్ మీటర్లుగా భావించినప్పటికీ పెరుగుతున్న బొగ్గు డిమాండ్ కు అనుగుణంగా రోజువారీ లక్ష్యాన్ని 12.1 లక్షల క్యూబిక్ మీటర్లుగా నిర్ణయించామని దీనికి అనుగుణంగా లక్ష్యాలు సాధించాలని కోరారు.ఓపెన్ కాస్ట్ గనుల్లో ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాలు ఖచ్చితంగా సాధించాలని ఆదేశించారు. జె.వి.ఆర్ ఓ.సి, మణుగూరు ఓ.సి, జి.డి.కె ఓ.సి, ఆర్.జి ఓ.సి-3, ఆర్.జి ఓ.సి-2, కె.టి.కె ఓ.సి-2, శ్రీరాంపూర్ ఓ.సీలలో ఓబీ తొలగిస్తున్న కొన్ని ఆఫ్ లోడింగ్ సంస్థల వారు లక్ష్యాల సాధనలో కొంత వెనుకబడి ఉన్నారనీ వెనుకబడిన లక్ష్యాల సాధనతో పాటు తాజాగా నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతీ ఆఫ్ లోడింగ్ సంస్థ ఎన్ని షవల్స్ ఎన్ని డంపర్లు వాడుతున్నాయి..? లక్ష్యాల సాధనకు ఎన్ని వాడాల్సి ఉంది..? అనే విషయాన్ని కూడా లోతుగా సమీక్షించారు. ఇంకా కొత్త ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధించిన ఓబీ తొలగింపు ఆఫ్ లోడింగ్ టెండర్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను సంస్థ సీఎండీ ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్.వి. సూర్య నారాయణ, డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్(ఈ అండ్ ఎం)ఎం.తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్)బి.వెంకన్న, జనరల్ మేనేజర్(కోఆర్డినేషన్ మార్కెటింగ్)టి.శ్రీనివాస్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు కార్పోరేట్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# నేడు ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనానికి భూమిపూజ.

చిట్యాల,నల్లగొండ:జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 12:తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో కేటాయించిన స్థలంలో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన సముదాయం నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు శనివారం ప్రకటనలో తెలిపారు. మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమంవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8 గంటలకు భూమిపూజతో పాటు శ్రీనివాస కల్యాణం నిర్వహించనున్నారు.అనంతరం ఉదయం 10.30 గంటలకు ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరుకానున్నారు. పలువురు మంత్రులు, ఆర్యవైశ్య ప్రముఖులు, రాజకీయ నాయకులు పాల్గొననున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు తెలిపారు. ఆర్యవైశ్యులు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నేడే తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభను విజయవంతం చేయండి..

**తుంగతుర్తి మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న.**

తుంగతుర్తి జ్యోతి ప్రభంజనంసెప్టెంబర్ 12.. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 13న ఆదివారం హైదరాబాదులో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉప్పల్ బగాయత్ లో కేటాయించిన ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన సముదాయం, నిర్మాణం భూమి పూజ మహోత్సవ కార్యక్రమం లో ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య సీనియర్ నాయకులు తాడికొండ సీతయ్య మండల అధ్యక్షులు ఈగ నాగన్న అధ్యక్షతన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆర్యవైశ్యుల సమ్మేళ కార్యక్రమానికి, భూమి పూజ కార్యక్రమానికి ఉదయం 8 గంటలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డితో పాటు ముఖ్య నాయకులు హాజరుకానున్నట్లు వారు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులు అందరూ విధిగా ప్రతి ఒక్కరు హాజరైఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ ఆర్యవైశ్య మహాసభకుతుంగతుర్తిమండలం నుండి ర్యాలీగా ఉదయం ఏడుగంటలకుప్రారంభమవుతుందని వారు పేర్కొన్నారు. దేవరకొండ



నియోజకవర్గ నుండి వేలాదిగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు ఈగ లక్ష్మయ్య బండారు దయాకర్ పోలవరపు సంతోష్ బుద్ధ వీరన్న శరీరాల మల్లయ్య గుమ్మడవెల్లి శ్రీనివాస్ మా శెట్టి వెంకన్న తల్లాడ శ్రీనివాస్ రాములు.రవీందర్ .ఆమంచి సోమన్న ఓరుగంటిసుభాష్ శ్రీనివాస్ మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఏచూరి సేవలు మరువలేనివి

చిట్యాల,నల్లగొండ, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 12:విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేపట్టి, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ సీతారాం ఏచూరి సేవలు మరువలేనివని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని మేకల లింగయ్య స్మారక భవనంలో శనివారం ఏచూరి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యసభ సభ్యుడిగా దేశ అభివృద్ధికి దోహదపడేలా ఏచూరి చేసిన ప్రసంగాలు, సూచనలు ప్రశంసనీయమని, అందుకే ఆయన ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎంపికయ్యారని వారు పేర్కొన్నారు. ఏచూరి ఆశయ సాధనకు రాజకీయ నాయకులు, యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు అరూరి శ్రీను,కత్తుల లింగస్వామి,శీలా రాజయ్య, బొబ్బి



లి సుధాకర్‌రెడ్డి, ఐతరాజు నర్సింహ, యాదయ్య, కోనేటి రాములు, బొడ్డు బాబురావు, పాలమాకుల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పరమేశ్వర కాలనీలో రూ.58 లక్షలతో నూతన సీసీ రోడ్ల మంజూరు

**:మధుయాష్కి గౌడ్, రవీందర్ గౌడ్‌లకు కాలనీ ప్రెసిడెంట్ సుంకరి వెంకన్న గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు**



ఎల్ బీ నగర్, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, సెప్టెంబర్ 12:హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరమేశ్వర కాలనీలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం రూ.58 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్లను మంజూరు చేసింది. కాలనీలో ఇప్పటివరకు మిగిలిపోయిన మట్టి రోడ్ల స్థానంలో ఈ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ అభివృద్ధి పనుల మంజూరుకు విశేషంగా కృషిచేసిన ఏఐసీసీ సభ్యులు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కి పరమేశ్వర కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కాలనీ అధ్యక్షులు సుంకరి వెంకన్న గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ మంజూరు ప్రక్రియలో కాలనీ వాసులకు అండగా నిలిచి సహాయ సహకారాలు అందించిన హయత్ నగర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్ కి ఈ సందర్భంగా అధ్యక్షులు ముద్దం పరమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అక్కి రమేష్, ఉపాధ్యక్షులు కాటేపల్లి ముత్యాలు గౌడ్, కోశాధికారి రాపోలు జ్ఞానేశ్వర్, జాయింట్ సెక్రెటరీ ఆలకుంట్ల శ్రీధర్,గౌరవ సలహాదారులు శ్రీ కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, పజ్జూరు మోహన్ రెడ్డి, కంకణాల మల్లారెడ్డి, సన్నాయిల ప్రసాద్, కందాల చంద్రారెడ్డి మరియు పరమేశ్వర కాలనీ కమిటీ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# కామ్రేడ్ ఏచూరి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తాం

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

కరీంనగర్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 12:లౌకిక ప్రజాస్వామ్య భారతదేశ పరిరక్షణ కోసం చివరి కంటూ పోరాడిన కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో జిల్లాలో ఐక్య ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయం ముకుంద లాల్ మిశ్రా భవన్లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారుఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిన ప్రతిసారి ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించి, గొంతెత్తిన మార్గదర్శి ఏచూరి అన్నారు. కార్మికులు, కర్షకులు, రైతులు పేదలు అణగారినవర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఎర్రజెండా ముద్దుబిడ్డ అని కొనియాడారు. విద్యార్థి దశ నుండే ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తూ పదునైన వాదనలు చేసేవారన్నారు. మార్క్సిజంపై లోతైన అధ్యయనం ప్రజా ఉద్యమాల పట్ల అచంచలమైన నిబద్ధత ఆయన రాజకీయ జీవితానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చాయని అన్నారు. మార్క్సిజాన్ని కేవలం అధ్యయనం చేయడమే కాకుండా ఆ సిద్ధాంతాన్ని ప్రజా జీవితంలో ఆచరణకు తీసుకువచ్చిన గొప్ప దార్శనికుడు ఏచూరి అన్నారు. దేశంలోనే ఖ్యాతిగాంచిన జేఎన్యూలో విద్యనభ్యసించడంతోపాటు యూనివర్సిటీ విద్యార్థి సంఘానికి రెండు దఫాలుగా అధ్యక్షుడిగా ఎన్నికై అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. కేంద్ర కమిటీ సభ్యుడిగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులుగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పని చేశారన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రతి పౌరుడిని కలుపుకొని వెళ్లే వ్యవస్థ కావాలని, వ్యక్తి ఏ మతానికి చెందిన వాడైనా, ఏ భాష మాట్లాడిన ఏ ప్రాంతానికి చెందిన వాడైనా, స్త్రీ అయినా పురుషుడైన అందరికీ సమాన హక్కులు ఉండాలని ఆయన పదేపదే స్పష్టం చేసే వారన్నారు. సాంప్రదాయక రాజకీయ విభేదాలను దాటి ఆయన ఇండియా ప్రతిపక్ష కూటమి నిర్మాణంలో కీలక పాత్ర



పోషించారన్నారు. వివిధ రాజకీయ పార్టీలను ఒకే వేదిక పైకి తీసుకురావడానికి తీవ్రమైన కృషి చేసి ఎన్నికల్లో బిజెపిని దేశవ్యాప్తంగా నిలువరించడంలో సక్సెస్ అయ్యారన్నారు. 12 సంవత్సరాల పాటు రాజ్యసభ ఎంపీగా పనిచేశారని ఈ కాలంలో శ్రామిక ప్రజల, విభిన్న వర్గాల ప్రజల సమస్యలను లేవనెత్తడానికి, పరిష్కారానికి సమర్థవంతమైన కృషి చేశారన్నారు. ఆయన చేసిన విశ్లేషణాత్మక ఆధారాలతో కూడిన ప్రసంగాలు స్పష్టంగా సిపిఎం వామపక్ష రాజకీయాల వైఖరులను ప్రజల ముందు ఉంచారన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి తమ విలువైన సేవలు అందిస్తూనే అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రతి పోరాటంలో ఆయన ఆలోచనలు, చూపిన మార్గం స్ఫూర్తినిస్తూనే ఉంటాయన్నారు. దేశంలో మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా, దోపిడీ లేని, అంతరాలు లేని సమాజం కోసం తీవ్రమైన కృషి చేశారన్నారు. వారి పోరాటస్ఫూర్తితో జిల్లాలో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేష్, జి రాజేశం, డి నరేష్ పటేల్, నాయకులు పుల్లెల మల్లయ్య, కనకరాజు, శివ, శ్రీకాంత్, సంజన, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వారోత్సవాల్లో ఘనంగా సన్మానాలు



కుత్బుల్లాపూర్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 12:కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్‌నగర్ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.సి.గుప్త జన్మదినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ షాపూర్‌నగర్ ఆధ్వర్యంలో వాసవి వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఐఎన్‌పీ ఆదేశాల మేరకు సిల్వర్ మరియు అంతకంటే ఎక్కువ కేజీసీఎఫ్‌లు అందించిన వాసవి క్లబ్ షాపూర్‌నగర్ సభ్యులు వీ.ఎన్. సిల్వర్ కేజీసీఎఫ్ వాస శ్రీనివాసులు గుప్త, వీ.ఎన్. సిల్వర్ కేజీసీఎఫ్ ఆకుల ప్రభాకర్ గుప్త, అలాగే వాసవి క్లబ్ వనిత షాపూర్‌నగర్ సభ్యులు వీ.ఎన్. సిల్వర్ కేజీసీఎఫ్ వాస సంధ్యారాణి, వీ.ఎన్. సిల్వర్ కేజీసీఎఫ్ బీరెల్లి పద్మావతిలను ఘనంగా అభినందించి శాలువాలతో సన్మానించారు.క్లబ్‌లో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సభ్యులకు సూచనలు, మార్గదర్శకత్వం అందిస్తున్న సీనియర్లను గురువులతో సమానంగా భావిస్తూ వీ.ఎన్. వాస శ్రీనివాసులు గుప్త, వీ.ఎన్. ఆకుల ప్రభాకర్ గుప్త, వీ.ఎన్. బీవీఎస్ఎన్ మూర్తి గుప్త, వీ.ఎన్. బీరెల్లి వేణుగోపాల్ గుప్త, వీ.ఎన్. బీరెల్లి చంద్రశేఖర్ గుప్త, వీ.ఎన్. ఈపూరి మహేశ్వర్ గుప్త, వీ.ఎన్. వాస సంధ్యారాణి, వీ.ఎన్. అందోల్ సత్యలక్ష్మి, వీ.ఎన్. బీరెల్లి పద్మావతిలను సన్మానించారు.ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్ కూడా నిర్వహించారు. సమాజ సేవలో తమ వంతు కృషి చేస్తున్న జర్నలిస్ట్ బద్రి వెంకట రమణయ్య, ఉపాధ్యాయులు ఎస్. రాణి, మరో ఉపాధ్యాయులు, డాక్టర్ శ్రీనివాస్ సేవలను గుర్తించి వారిని కూడా ఘనంగా సన్మానించారు.వాసవి వారోత్సవాల సందర్భంగా సేవా కార్యక్రమాలు, సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను పలువురు అభినందించారు. సేవా భావంతో ముందుకు సాగుతూ సమాజానికి మరింత సేవ చేయాలని వక్తలు ఆకాంక్షించారు.

# బంజారా బలానికి.. ఐక్యతే ఆయుధం

**సంస్కృతి, హక్కుల పరిరక్షణతో పాటు సమగ్ర అభివృద్ధే లక్ష్యం**



హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 12:యాకుత్‌పురా వినయ్‌నగర్‌లో శనివారం భారత బంజారా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. జాతీయ బంజారా భారత్ చైర్మన్, ఫౌండర్, మాజీ ఎంపీ, మాజీ మంత్రి ధారావత్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బంజారా సమాజ అభివృద్ధి, హక్కుల సాధన,సంస్కృతి?సంప్రదాయాల పరిరక్షణపై చర్చించారు.యువతకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడంతో పాటు మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని నిర్ణయించారు. బంజారా భాష, కళలు, ఆచారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. సమాజ సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, సీతారాం నాయక్, రామావత్ బోనా నాయక్, జవహర్ లాల్ నాయక్, రామావత్ పకీర నాయక్, ధరావత్ రామకోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల తర్వాతి స్థానం గురువులదే

**: యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులు గుండా మల్లయ్య గుప్తా.**

సరూర్ నగర్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 12:సమాజంలో



తల్లిదండ్రుల తర్వాతి స్థానం గురువులదేనని యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులు గుండా మల్లయ్య గుప్తా పేర్కొన్నారు. శనివారం కొత్తపేట వాసవి కాలనీ లోని హోటల్ శ్రీవేద ఫంక్షన్ హాల్ లో వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ డా కాచం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో గురుపూజోత్సము కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లయ్య గుప్తా మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, దేశ నిర్మాణం తరగతి గదిలోనే తీర్చిదిద్దుకుంటుందని అన్నారు. ఏ వృత్తిలో ఉన్న అంత సంతృప్తి ఇవ్వదని, ఒక్క ఉపాధ్యాయ వృత్తిలోనే సంతృప్తి ఉంటుందని అన్నారు. అనంతరం ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ వైశ్య వికాస వేదిక నుండి ప్రతి సంవత్సరము గురుపూజోత్సవాన్ని నిర్వహించి రాష్ట్రంలోని వైశ్య ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిస్తామని తెలిపారు. గత 8 సంవత్సరాలుగా దాదాపు 3,000 మంది ఉపాధ్యాయులను సన్మానించి వారిని గౌరవించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణవ గ్రూప్ సి ఎం డి బూరుగు రవి గుప్త, సంఘ సేవకులు గౌరీశెట్టి శ్రీనివాస్, ఎం వి ఎస్ ఆర్ కాలేజ్ వ్యవస్థాపక డైరెక్టర్ వెంకటేశం గుప్తా, నీల శ్రీధర్ ,వైశ్య వికాస వేదిక ప్రధాన కార్యదర్శి నంగునూరు రమేష్, కొత్త రవి, కాచం నరసింహులు, కాచం ఎక్ సాయి, కూర రమేష్ , రామ్ నరేష్, కి?డుమూరి దయాకర్, కాచం సుష్మ , రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పర్యావరణహిత గణేష్ విగ్రహాల తయారీ పోటీ

**మట్టి, పసుపుతో వినాయక ప్రతిమలను తయారు చేసిన విద్యార్థులు**



ఎల్‌బీనగర్, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, సెప్టెంబర్ 12:విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఆదిత్య డిగ్రీ కాలేజ్, ఎల్‌బీనగర్ ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాల తయారీ పోటీని ఆర్ నాగేంద్ర బాబు సెప్టెంబర్ 12, 2026న కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు.ఈ పోటీలో కళాశాలలోని వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు మట్టి, పసుపుతో పర్యావరణహిత వినాయక ప్రతిమలను స్వయంగా తయారు చేశారు. ఆకులు, పూలు తదితర సహజ పదార్థాలతో ప్రతిమలను అందంగా అలంకరించారు.పోటీలో ఆదిత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఆఫ్ కామర్స్ విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడాలనే సందేశాన్ని వి సన్నీ, సిద్ధార్థ్ అందించారు. విజేతలు పావానీ, గయత్రి, విష్ణవి, కళ్యాణ్ ఉత్తమంగా రూపొందించిన గణేష్ ప్రతిమలను ఎంపిక చేసి విద్యార్థులను బహుమతులతో సత్కరించారు.“హరిత గణేశుడు ? పరిశుభ్రమైన భవిష్యత్తు”ఏ గ్రీన్ గణేశా ఫర్ ఏ క్లీనర్ , గ్రీనర్ ప్లానెట్ అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణహిత పండుగలపై చైతన్యాన్ని పెంపొందించింది. మట్టి వినాయక ప్రతిమలను ఉపయోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని తగ్గించవచ్చని, ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కళాశాల ప్రతినిధులు ఆర్ నాగేంద్ర బాబు తెలిపారు.మట్టితో వినాయకుడిని తయారు చేసి? ప్రకృతిని కాపాడి? భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిద్దాం అనే సందేశంతో ఎన్ఎస్ ప్రోగ్రాం అధికారులు కవియా శ్రీ ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

printed and published by **Rapolu Lingaswamy**,onbehalf of printed at **SMILYS ONLINE** 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana **Editor: Rapolu Lingaswamy.pone:9908103501**, PRGI **NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com**